ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 32
సంచిక : 32
పేజీలు : 4

శనివారం, సెప్టెంబర్ 06, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పురుగుల మందు తాగి జంట మృతి

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,భద్రాచలం :**



పురుగుల మందు తాగి ఓ జంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భద్రాద్రి జిల్లా భద్రాచలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..అశ్వాపురం మండలానికి చెందిన ఓ బాలిక, కుకునూరు మండలం రావిగూడెం గ్రామానికి చెందిన రవి (35)తో కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిద్దరు గురువారం లాడ్జిలో బస చేశారు. అనంతరం పురుగుల మందు తాగారు. కాగా, రవి అనే వ్యక్తికి గతంలోనే వివాహం జరిగి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మైనర్ ప్రస్తుతం 8వ తరగతి చదువుతోంది. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఉందని, అందుకే ఆత్మహత్యకు ప్రయత్నించారని బాధితుల బంధువులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భద్రాచలం రోడ్డు -డోర్నకల్ మధ్య డబుల్ లైన్

**- ఆ స్టేషన్లకు తప్పనున్న సింగిల్ లైన్ కష్టాలు**

**-ఆరు రైల్వేస్టేషన్లకు తప్పనున్న సింగిల్ లైన్ కష్టాలు**



**టి మీడియా,సెప్టెంబర్ 5,భద్రాద్రి కొత్తగూడెం :** ఏళ్లనాటి రైల్వే లైన్? డబులింగ్? కల నెరవేరబోతోంది. భద్రాచలం రోడ్డు - డోర్నకల్ జంక్షన్?? మధ్య డబుల్? లైన్? నిర్మాణంపై కొత్త ఆశలు చిగురించాయి. రైల్వే డబుల్? లైన్? కోసం భూసేకరణకు భారత ప్రభుత్వం నూతన గెజిట్?ను విడుదల చేసింది. దీని ప్రకారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ఆరు గ్రామాల పరధిలో 355 మంది రైతుల నుంచి 32.03 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించనుంది. ఈ ప్రాంతంలో రెండవ రైల్వే లైన్ విస్తరణ కోసం రైల్వే శాఖ రూ.770.12 కోట్లు ఖర్చు చేయబోతుంది. దీనికోసం 2023-24 బడ్జెట్?లో రూ.100 కోట్ల నిధులు కేటాయించింది. ఈ రైల్వేట్క లైన్? డబ్లింగ్ ప్రక్రియ పూర్తయితే భద్రాచలం రోడ్డు - డోర్నకల్? మధ్య 54.43 కిలోమీటర్ల పరిధిలోని ఆరు స్టేషన్?లకు సింగిల్? లైన్? కష్టాలు తప్పనున్నాయి. దీనితో భద్రాచలం క్షేత్రానికి ప్రయాణం వేగవంతమౌతుంది. ఈ ప్రాంతం పర్యాటక పరంగా, ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా అభివృద్ధి దిశాగా పరుగులు పెట్టబోతుంది.

**కలిగే ప్రయోజనాలు**

డోర్నకల్ జంక్షన్? - భద్రాచలం రోడ్డు మధ్య డబ్లింగ్ పూర్తైతే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం ఈ మార్గం గుండా మూడు ఎక్స్?ప్రెస్ రైళ్లు, సుమారు 14 గూడ్స్? రైళ్లు సేవలందిస్తున్నాయి. అయితే ఇవి ప్రయాణికులకు, గూడ్స్ రవాణాకు సరిపోవడం లేదు. ఈ మార్గంలో సింగిల్?లైన్? కష్టాలు తీరిపోతే సికింద్రాబాద్?, విజయవాడ, బలార్ష వైపు అదనంగా కొత్త ఎక్స్?ప్రెస్?లు, గూడ్స్ రైళ్లు నడిపేందుకు వీలవుతుంది.

నల్గొండ జిల్లా దామరచర్లలోని 4 వేల మెగావాట్ల సూపర్? థర్మల్? పవర్ ప్రాజెక్టుకు అవసరమైన బొగ్గును మణుగూరు, కొత్తగూడెం వివిధ ప్రాంతాల్లోని బొగ్గు గనుల నుంచి డోర్నకల్? జంక్షన్? మీదుగా రవాణా చేస్తారు. ఇది కార్యరూపం దాల్చాలంటే రైల్వే లైన్? డబ్లింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలంలోని రామాలవారి దర్శనానికి వచ్చే భక్తుల కష్టాలు గట్టెక్కుతాయి. సికింద్రాబాద్?, విజయవాడ, బెళగావి వైపు నుంచి రైలు మార్గం ద్వారా సీతారామచంద్రుని దర్శనంకోసం రావడానికి సులభతరం అవుతుంది.భద్రాచలం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. భద్రాచలం రోడ్డు - డోర్నకల్? మధ్య డబ్లింగ్?తో పాటు భద్రాచలం రోడ్డు - కొవ్వూరు, మల్కాన్?గిరి రైల్వేలైన్లు పూర్తయితే కొత్తగూడెం పట్టణం ప్రధాన జంక్షన్?గా మారుతుంది.ఈ ప్రాంతంలో డబుల్? లైన్? వల్ల రైళ్ల ఆలస్యం పూర్తిగా తగ్గిపోయి రైళ్లు సరైన సమయానికి చేరి ప్రయాణ సమయం ఆదా అవతుంది. ఈ కారణంగా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండటంతో పాటు రవాణా ఖర్చులు కూడా బాగా తగ్గుతాయి.రైళ్ల రాకపోకలు పెరిగి స్థానికంగా వసతులు, ఇతర సేవలు, వర్తక వాణిజ్యాలు, స్థానిక వ్యాపారాలు మరింతగా అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.

## రాష్ట్రపతి చేతుల మీదుగా మారం పవిత్ర అవార్డు స్వీకరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,పెన్‌పహాడ్ :** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు.అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విధ్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటువంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటుందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు.



**అందుకున్న అవార్డులు**

2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టెక్ మహీంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీచర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

**నేపథ్యం**

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీచర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## నాణ్యమైన పనులతో సమర్థవంతమైన సేవలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టి మీడియా,సెప్టెంబర్ 5,ఖమ్మం:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిథిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్గిష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం

**మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి**

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,ఖమ్మం రూరల్ :** గణేష్ నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు ఎదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట వద్ద మున్నేరు సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన వేడుకల ఘాట్‌ను, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆర్ అండ్ బి డీఈ చంద్రశేఖర్, రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శనివారం ఉదయం నుంచి గణనాథులు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే మున్నేరు ఘాట్‌కు ఇన్, ఔట్ రోడ్లను క్లియర్ చేసినట్లు తెలిపారు. నిమజ్జన వేడుకలు మొత్తం సీసీ కెమెరాల నిఘా మధ్యలో కొనసాగనున్నట్లు చెప్పారు.మున్సిపాలిటీకి సంబంధించి మొత్తం 60 మంది సిబ్బంది, 15 మంది అధికారులు సేవలు అందించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పుర ప్రముఖులు, ప్రజలు నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు ప్రత్యేక శామ్యానాలను ఏర్పాటు చేసినట్లు

మిగతా 3లో



## జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,మధిర :**
రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం తక్షణమే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, పి.అరుణ్ కుమార్ అన్నారు. మధిర మండల జర్నలిస్టులు బాణాల రామకృష్ణ, నీరుకొండ మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని శుక్రవారం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఉచిత సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉప కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, ఉపాధ్యక్షుడు లిక్కి రవీందర్, సహాయక కార్యదర్శిలు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారుగొండ్ల నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయరాజ్, దోర్నాల వేణు, అయ్యప్ప, బాణాల శంకరాచారి, వేల్పుల పవన్, మోహన్ రావు, పగిడిపల్లి ప్రభాకర్, విజయ భాస్కర్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు నియామకం

**మీడియా, సెప్టెంబర్ 5, ఖమ్మం :** ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు గ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులుగా ఐ ఎన్ టి సి సంఘ నిర్మాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు మరియు ఐ ఎన్ టి సి జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు మరియు పాంచ్ ఐరన్ మాదారం శ్రీరాములు ఐ ఎన్ టి సి ఉపాధ్యక్షులు ఎండి ఫజల్ , ఐ ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి సంగయ్య ఐఎన్టిసి కార్యదర్శి పోతగాని రమణ కుమార్ ఐ ఎన్ టి సి సైదులు పాల్గొన్నారు నగర అధ్యక్షులు నరేష్ నాయుడు మాట్లాడుతూ ఐఎన్టిసి మున్సిపల్ కార్గిలకు ఎల్లవేళలా తోడుగా ఉంటుంది కార్మికుల ఎ లాంటి సమస్యలైనా పరిష్కారం చేసుకోవాలని ఏ సమస్యలున్న ఐ ఎన్ టి సి సంఘం అందుబాటులో ఉంటుందని ఎప్పుడు అందుబాటులో ఉంటుందని కార్మికులకు తెలియజేశారు.

## విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులు

**టి మీడియా, సెప్టెంబర్ 5,పినపాక ప్రతినిధి:**
విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికై ఉపాధ్యాయులు పాటుపడుతున్నారని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి బి.నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులుగా నేర్చుకుంటూనే అభివృద్ధి చెందుతారన్నారు. విశిష్ట అతిథి అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడుగా చేసిన రోజులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయుల బోధనా విధానాలను బట్టే విద్యార్థులు వారి జీవితాల్లో చిరస్థాయిగా గురువులను గుర్తుంచుకుంటారని అన్నారు. తాను విద్యార్థిగా, ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతంలో చదువుకొని పనిచేసానని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరు తన దృష్టిలో ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికు విద్య పై మంచి విజన్ వున్నదని, విద్యాశాఖాను తన దగ్గరే ఉంచుకొని ప్రత్యేక సంస్కరణలు తెస్తున్నారని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాలు చేయడానికి మండలం స్థాయిలో రూ.5వేలు, జిల్లా స్థాయిలో 15000 రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేసారని, జిల్లా వ్యాప్తంగా 57 మంది ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి శాలువా, ప్రశాంస పత్రము, జ్ఞాపిక లను అందచేస్తున్నట్లు తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సౌరభ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. నాకు గురువు ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అని కొనియాడారు. నేను ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నానని ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటున్నానని ఇప్పటికే ఈ కలెక్టర్ దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నానని తెలియజేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన స్వాగత నృత్యాలు అద్భుతంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్‌లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్, అన్నమణి, పరీక్షల విభాగం అధికారి మాధవరావు, పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన రహదారులు

**-ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదేమి దుస్థితి**

**-మరమ్మతుల డిమాండ్ చేసిన సిపిఐ(ఎం)**

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,కొణిజర్ల**
:కొష్టాల గ్రామానికి వెళ్ళు ఆర్ అండ్ బి మూడు రహదారులు వెంటనే మరమ్మతులు చేపట్టి వాహన ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కమిటీ డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో నిరసన చేపటేరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త కాసారం,పాత కాసారం,చిన్న మునగాల గ్రామ ప్రజలు నిరంతరం తాటిపూడి నుండి వైరా పట్టణానికి వారి వారి అవసరాల నిమిత్తం ప్రయాణం చేస్తా ఉంటారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు వైరా టు మధిర రోడ్డులో తాటిపూడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైయిన్లు లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై ప్రయాణించడం వల్ల తాటిపూడి గ్రామంలో ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు నిరంతరం పాడవుతా ఉంటుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడకుండా ఎప్పటికప్పుడు నామ మాత్రపు చర్యలు చేపట్టి ఆర్ అండ్ బి అధికారులు చేతులు దులుపుకుంటా ఉన్నారు. తాటిపూడి, కొణిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఎంతోమంది ప్రయాణికులు మోటార్ సైకిళ్లు స్కిడ్ అయ్యి పడిపోవడం వల్ల ప్రయాణికులు గాయాల పాలవుతున్నారు. అదేవిధంగా తాటిపూడి నుంచి చిన్నమునగాల టు పెద్ద మునగాల వెళ్లే ఆర్ అండ్ బి రహదారి , కొణిజర్ల లో ఒక కిలోమీటర్ పొడవునా రోడ్డు తీవ్రమైనటువంటి గుంటలతో అస్తవ్యస్తంగా మారిందని.ఈ రోడ్లు మరమ్మతులు చేయకపోతే ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు. ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంద ని అలాంటి సంఘటన లు గతంలో జరిగాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నిద్ర వస్తా విడాలని ప్రజలకు కోరుకుంటున్నారు అని అన్నారు. పడతారునే సోయి లేకుండా ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మొద్దు



నిద్ర పోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే , జిల్లాలో ముగ్గురు మంత్రులు గాని నిరంతరం ఈ రోడ్ల మీదనే ప్రయాణం చేస్తారు కానీ ఈ రోడ్ల యొక్క దుస్థితిని గత కొన్ని నెలలుగా ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం దురదృష్టకరం అని అవేధ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సిపిఐ(ఎం) డివిజన్ కమిటీ మెంబర్ తాతా పద్మ, సిపిఎం వైరా రూరల్ మండల కమిటీ సభ్యులు తూము సుధాకర్, సిపిఐ(ఎం) చిన్నమునగాల సిపిఐ(ఎం) శాఖ కార్యదర్శి చింతనిప్పు నరసింహారావు, చింతనిప్పు శ్రీనివాసరావు, చెరుకుమల్లి పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాప్ ప్రారంభించిన దయాకర్ రెడ్డి

**మీడియా, సెప్టెంబర్ 5,ముదిగొండ :**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కోల్డ్ స్టోరేజి దగ్గర షేక్ మీరాబీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపు ను ప్రారంభించిన పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు



దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అనంత రెడ్డి,వాకదాని కన్నయ్య,ఊరుకొండ రాజు,కొమ్ము ఉపేందర్,కొట్టే శ్రీనివాసరావు,రామ్ ప్రసాద్,వెలటూరి మైసయ్య,లింగా రెడ్డి,ఖాసీం బాబు,ఉదయ్ రాజు, రఫీ,బట్టు బసవయ్య,మల్ల నరసింహారావు,యలమద్ది ప్రశాంత్,రచ్చ ఉపేందర్,షేక్ ఐఫ్,కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతికి తగ్గ ప్రతిభను చూపాలి

**టి మీడియా, సెప్టెంబర్ 5,పినపాక ప్రతినిధి:**
సింగరేణిలో డి గ్రేడ్ ఈపి ఆపరేటర్లు సి గ్రేడ్ లో పదోన్నతి పొందేందుకు తగిన ప్రతిభ కనబరచాలని ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి పేర్కొన్నారు. కొత్తగూడెం రీజియన్ లోని మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు లో వున్న 115



సి గ్రేడ్ పోస్టులను భర్తీ చేసేందుకు 96 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారికి మూడు రోజులుగా మణుగూరు లోని పీకే ఓ సీ -2 వర్క్ షాపులో మౌఖిక పరీక్షలు, ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ, పనిలో అంకితభావం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన,ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా యంత్రాలు నడపడం, డ్రైవింగ్ పై చక్కని అవగాహన, అనుకోని ప్రమాదాలు సంభవిస్తాయన్న సమయంలో తమను తాము కాపాడుకుంటూ, యంత్రాన్ని కాపాడేందుకు అప్రమత్తత అంశాలు గీటురాయిగా తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, ఏజీఎం ( పర్సనల్) కార్పొరేట్ రాజేంద్రప్రసాద్, డీజీఎం (పర్సనల్ )ఎస్ రమేష్, పీకే ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఎస్ ఈ సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ ఎస్ ఈ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఈ ఈ లు సతీష్, శ్రావణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కారేపల్లి సంత వేలం రూ. 6.33లక్షలు

**టీ మీడియా, సెప్టెంబర్ 05, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి లోని శ్రీ వేంకటేశ్వర ఆలయ సంత వేలంపాటను దేవదాయ శాఖ అధికారులు శుక్రవారం నిర్వహించారు. కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ వేలం లో రూ.6.33 లక్షలకు కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మేకల మహేష్ బాబు



యాదవ్ దక్కించుకున్నాడు. వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం సంత నిర్వహిస్తున్నారు. ఈ వేలం పాటలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు పోటీ పడగా మహేష్ బాబు గత ఏడాది కంటే రూ.1.33 లక్షలు అధికంగా వెచ్చించి వేలం పాడాడు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య, ఇన్చార్జి మూడు మోహన్ చౌహాన్, కారేపల్లి సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, డేగల ఉపేందర్, ఇనపకొట్టు రాము పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం : సిఐ



**టి మీడియా,సెప్టెంబర్ 5,అశ్వాపురం:**
అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మొండికుంట లోని బొడ్రాయి బజార్ లో అక్కడి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కులాలకు మతాలకు అతీతంగా లంబోదరుని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, వండుకుంటా మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

**నివాళులర్పించిన నాయకులు**

**టీ మీడియా, సెప్టెంబర్ 05, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి కి చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు(48) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సర్వేశ్వరరావు పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని టిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసిద్దీన్, కాంగ్రెస్ నాయకులు



పోలగాని శ్రీనివాస్, ఆదెర్ల రాములు సందర్శించి నివాళ్లు అర్పించారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు గంగరబోయిన యాదగిరి, తురక నారాయణ, తురక రాంబాబు, బోళ్ల రామస్వామి, నరసింహ, శ్రీనివాసరావు, గంగరబోయిన సత్యం, పిరోజ్ పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా,సెప్టెంబర్ 05, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి లో అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ (టోనీ) శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాలతో ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ. 5000 లను వీర ప్రతాప్(టోనీ) అందజేశారు. సర్వేశ్వరరావు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరితో కడివిడిగా ఉంటూ సహ సహకారాలందించే సర్వేశ్వరరావు మృతి కుటుంబానికే కాక ఆటో డ్రైవర్ల మిత్రులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, షఫీ, నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు మంజులకు ఉత్తమ అవార్డు

**టీ మీడియా , సెప్టెంబర్ 05, సింగరేణి (కారేపల్లి) :**



కామేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు మాలోత్ మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన గురుపూజోత్సవంలో ఐటీడీఏ పీవో చేతుల మీదుగా మంజుల ప్రశంస పత్రాన్ని తీసుకున్నారు. కారేపల్లి మండలం సూర్యతండకు చెందిన మాలోత్ మంజుల కామేపల్లి ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు. మంజుల మూడు ఏళ్లుగా ఆ సబ్జెక్టులో నూరు శాతం ఫలితాలు అందిస్తూ ఉత్తమ అవార్డులు అందుకుంటున్నారు. వృత్తిపట్ల నిబద్ధత పని చేస్తూ విద్యార్థుల ప్రేమను, అధికారుల మన్నలను పొందుతున్నారు, మంజుల కు ఉత్తమ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడికి దక్కిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**టి మీడియా,సెప్టెంబర్ 5, చర్ల**

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో 36 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విశ్లేషత్మకంగా పాఠాలు బోధించడంతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాసంపత్తిని వెలికి తీసి గీటురాళ్ల తయారు చేయడంలో శాయిశక్తుల ప్రయత్నించి ఎంతోమంది మేధావులను తయారుచేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు సిహెచ్ వేణుగోపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పరిటాల రమణారావు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందించడంలో తనదైన కృషి చేశారని కొనియాడారు. వాజేడు, వెంకటాపురం, చెర్ల మండలాలలో అంకితభావంతో పని చేయడం వల్ల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఆయనకు లభించిందని అన్నారు. ఆ ఉపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకొని మండలంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాటుపడాలని ఆయన సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వేణుగోపాల్‌ను మండల ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధికారులు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## బాల్య వివాహాలు నిషేధించాలి

**టి మీడియా,సెప్టెంబర్ 5, అశ్వాపురం**

బాల్య వివాహాలను నిషేధించాలని ఏఐడీ సమస్త మండల కమిటీ ఆర్గనైజర్ దండ మౌనిక, పలు సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం అశ్వాపురం మసీదు కమిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహం ఇదొక సాంఘిక దురాచారం అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మండలంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని మండల మజీద్ ప్రెసిడెంట్ షబీర్ పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ ఒక సాంఘిక దురాచారమని, దీనివల్ల పిల్లలు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని తెలిపారు. బడికి వెళ్ళని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి బాల కార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక హక్కులు చట్టాలపై మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, బాలల అక్రమ రవాణా నిషేధం వంటి అంశాలపై మసీద్ నిర్వాహకులు అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## గంగారం జలగంనగర్-2లో మహాన్నదానం


**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,సత్తుపల్లి**

సత్తుపల్లి మండలం గంగా రంలోని జలగంనగర్ -2లో గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా మహాన్నదాన కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుడు బండారు మారేశ్వరరావు-కుమారి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరో అతిథిగా పాల్గొన్నారు. సుమారుగా 2వేల మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం దయానంద్ విజయకుమార్‌ను, ఎమ్మెల్యే జారేను ఉత్సవ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివా వేణుబాబు, మండల కాంగ్రెస్ నాయకులు, గంగారం యువజన కాంగ్రెస్ నాయకులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు దయానంద్ విజయకుమార్, జారేలకు గణేశ్ ఉత్సవ మండపంలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందించారు.

# నిమజ్జనం కోసం భద్రతా ఏర్పాట్లు

**- మద్యం దుకాణాలు, బార్లు బంద్**

**- సీపీ సునీల్‌దత్**




**టీ మీడియా, సెప్టెంబర్ 5 ,ఖమ్మం :**

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ముగుస్తున్నందున ఈ నెల 6న విఘ్నునాథుడి విగ్రహాల నిమజ్జనం కోసం జిల్లాలో కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీపీ సునీల్‌దత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఖమ్మం నగరంలో ఈ నెల 6న ట్రాఫిక్ ఆంక్షలను విధించినట్లు చెప్పారు.ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఆయా మండపాల నుంచి కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్‌లలోని మున్నేరులో నిమజ్జనానికి తీసుకెళ్లేందుకు తాము సూచించిన రూట్లలోనే ప్రయాణించాలని సూచించారు. వాహనదారులు కూడా శోభాయాత్ర జరిగే రూట్లలో కాకుండా ప్రత్యామ్నాయ రూట్లలో ప్రయాణించాలని సూచించారు.ఖమ్మం సబ్ డివిజన్‌లో 700 విగ్రహాలు ఉన్నాయని, వాటిని తాము సూచించిన రెండు ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని సూచించారు. శోభాయాత్రలో డీజేలు, లేజర్ కిరణాల వినియోగం నిషేధమన్నారు. వాహనాల డ్రైవర్లు మద్యం తాగవద్దని, మత్తు పానీయాలు తీసుకోవద్దని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావుతోపాటు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**బార్లు, మద్యం దుకాణాలు బంద్**

గణేశ్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 6 గంటలకు మద్యం దుకాణాలు, బార్లు బంద్ పాటించాలని, మద్యం విక్రయాలు నిలిపివేయాలని సీపీ సునీల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు.

# ఆర్టీసీ బస్సును పునరుద్ధించాలి

**పంట నష్టపరిహారం అందించాలి**

**ఆదివాసి గిరిజన సంఘం**



**టీ మీడియా,సెప్టెంబర్ 05, సింగరేణి (కారేపల్లి):** ఏజెన్సీ ప్రాంతాలలో రవాణా సౌకర్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శించారు. కారేపల్లి మండలం మాణిక్యారం లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు నిర్వహిస్తున్న బస్ సర్వీసులు ఎప్పుడూ వస్తాయో ఎప్పుడు రద్దు అవుతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం నుండి గాదెపాడు నడుచు ఆర్టీసీ సర్వీసు వారం రోజులుగా నడవటం లేదని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం దానికి అనుగుణంగా బస్ సర్వీసులు పెంచకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని గ్రామ పంచాయతీలకు నిధులు లేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, లింకు రహదారులు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముందస్తు చర్యలు లేకపోవడమే యూరియా కొరతకు కారణమన్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కరపటి సీతారాములు, కల్తీ రామచంద్రయ్య, పాయం వెంకన్న, కరపటి లక్ష్మయ్య, సాగపోయిన లక్ష్మయ్య, కరపటి సీతమ్మ, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఓ నడిచే గ్రంథాలయం

**-గుండాల కృష్ణ**

**యస్‌బీఐటీ కళాశాలలో ఘనంగ గురుపూజోత్సవం**



**టి మీడియా,సెప్టెంబర్ 5,ఖమ్మం:**సమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక యస్ బీ ఐ టీ కళాశాల లో తనను మర్యాదపూర్వకం గా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్య కు ఉన్న పంచె గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీచర్ ఒక జ్ఞాన సంపద అని, నడిచే గ్రంథాలయం అని తెలిపారు. తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎజి. ధాత్రి తెలిపారు. టీచర్ ఏ విద్యార్థులకు రోల్ మోడల్ అని, టీచర్ నడవడిక విద్యార్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డాఎం జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ రాతి యుగం నుండి ఆధునిక యుగం వరకు మారడం లో అధ్యాపక వృతి ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో ఉద్యోగాల లో మార్పులు చేయగలిగింది కానీ అధ్యాపక వృత్తిని మార్చలేదని అభిప్రాయపడ్డారు. కరోనా సమయంలో ప్రపంచం స్థంభించినప్పటికీ, ఎందరో అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా తమ బాధ్యతలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కృష్ణ ను ఆత్మీయంగా కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, డాఎఎ. వి. వి. శివ ప్రసాద్, డాఎం రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.